## నాచగిరి లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్



లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకుంటున్న అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి దంపతులు

**వర్గల్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):** సిద్దిపేట జిల్లా అడీషనల్ కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌రెడ్డి దంపతులు ఆదివారం వర్గల్ మండలం నాచగిరి శ్రీలక్ష్మీనృసింహ్మస్వామిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు ఆశీర్వాదం అందించారు. అంతకుముందు ఆలయ చైర్మన్ హన్మంతరావు, ఆలయ కార్య నిర్వహణాధికారి కట్ట సుధాకర్‌రెడ్డి అడీషనల్ కలెక్టర్ దంపతులకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## మొక్కలు నాటిన అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్

**మెదక్ అర్బన్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం మెదక్ పట్టణంలోని న్యూ కలెక్టరేట్ భవనం వెనుక భాగములో నాగెల్లి దుర్గయ్య కాలనీలో, ఆర్టీసీ కాలనీలో, గాయత్రి కాలనీలో వన మహోత్సవములో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, కమీషనర్, స్థానిక కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.




మొక్కలు నాటుతున్న అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్



రోడ్డు మరమ్మతులు చేపట్టాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

## సిద్దాపూర్ రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

**సదాశివపేట. ఆగస్టు 21, ప్రభాతవార్త:** సదాశివపేట పట్టణ పరిధిలోని సిద్దాపూర్‌లో ఆరు మాసాల క్రితం రూ.26లక్షలతో చేపట్టిన మెటల్ రోడ్డు మొన్న కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా ధ్వంసమైంది ఇట్టి విషయమై మున్సిపల్ అధికారులకు ఎన్నిమార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడే లేదు. ఈ రోడ్డు మార్గాన ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం వేలాది మంది ప్రజలు రాకపోకలు చేస్తూ ఉంటారు. ఈ రోడ్డు నుండి వెళ్ళాలంటే ప్రాణం అరచేతిలో పట్టుకొని వెళ్ళాల్సిందే. రోడ్డు నిర్మించి ఆరు మాసాలు కాకముందే వర్షాలకు కొట్టుకుపోవడం నిజంగా హాస్యాస్పదం నన్యామైన మెటల్ వాడకపోవడంతో కొద్దిపాటి వర్షాలకు రోడ్డు పూర్తిగా ధ్వంసమైపోయింది. ఈ రోడ్డు విషయంలో స్వయాన జిల్లా కలెక్టర్ పరిశీలించి చెడిపోయిన రోడ్డును మరమ్మత్తులు చేయించాలని సిపిఐ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.తాజోద్దీన్, ఎం.ఎ.రహమాన్, వినోద, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ ర్యాలీ



సంగారెడ్డిలో ర్యాలీ నిర్వహిస్తున్న ర్యాపిడ్‌యాక్షన్ పోలీసులు

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణంలో ఆదివారం స్పెషల్ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీసులు ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ యం రమణకుమార్ ఆదేశాల మేరకు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీసులు పట్టణంలోని ఆయా వీధుల గుండా పట్టణ ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

## క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి



క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న గీతారెడ్డి

**జహీరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** పట్టణంలో ఆదివారం మాజీ మంత్రి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ జెట్టి గీతారెడ్డి తన క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించారు. పట్టణంలోని దత్తగిరి కాలనీలో పార్కు వద్ద ఉదయం క్యాంప్ కార్యాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి సత్యసాయిబాబ చిత్ర పటాన్ని చూబాని కార్యాలయంలోకి అడుగేడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, సొసైటీ చైర్మన్లు, యువజన కాంగ్రెస్, ఎన్‌యస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధి మానవ వనరుల అభివృద్ధిపై అధారపడి ఉంటుంది : వెంకటేశ్వర్లు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
సమాజాభివృద్ధి మానవ వనరుల అభివృద్దిపై అధారపడి ఉంటుందని కేరళ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అచార్య హెచ్.వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయంప్రతిపత్తి కళాశాలకు అనుబంధంగా కళాశాల పూర్వ విద్యార్థుల అర్థిక సహాయంతో నిర్మించిన భవనంలో నంద్యాల చంద్రారెడ్డి మానవ వనరుల కేంద్రాన్ని అయన ఆదివారం ప్రారంభించారు. 66 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన ఈ కళాశాలకు పూర్వ విద్యార్థుల గని ఉందని అ గనిని కళాశాల సద్వినియోగం చేసుకుంటే కళాశాల అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన నంద్యాల చంద్రారెడ్డి మెమోరియల్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఎన్‌సిఎంఅర్‌డిసి పొందర్ నంద్యాల నర్సింహ్మారెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు జి.రాజేశ్వరావు, శ్రీనివాస్‌రావు, అయోధ్యరెడ్డి, డాక్టర్ భవని, శ్యాంసుందర్, మహేందర్, బాలచందర్, సునీత, మధుసూదన్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లన్నస్వామి ఆలయానికి తరలివచ్చిన భక్త జనం

**కొమురవెల్లి, అగస్టు 21, ప్రభాతవార్త:** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి అలయానికి శ్రావణమాసం నాలుగవ ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు తమ పిల్లాపాపలతో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. మరి కొంత మంది భక్తులు స్వామి వారికి అభిషేకం, నిత్య కళ్యాణోత్సవంలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తి శ్రద్దలతో బోనం సమర్పించారు. మరికొందరు రాతిగీరలు వద్ద ప్రదక్షణలు, కోడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అలయ అధికారులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేశారు.



స్వామివారి నిత్య కళ్యాణంలో పాల్గొన్న భక్తులు

# సిద్దిపేట జిల్లాలో ఘనంగా వన మహోత్సవం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా ఆదివారం జిల్లా వ్యాప్తంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీలలో, మున్సిపాలిటీల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్దఎత్తున్న పాల్గొని మొక్కలు నాటారు. నాటిన మొక్కలను రక్షించడానికి టీగార్డ్సును ఏర్పాటుచేశారు. మొక్కలు నాటడడం ఎంతో ముఖ్యమో నాటిన ప్రతి మొక్కను రక్షించడం అంతే ముఖ్యమని సూచించారు. మొక్కలు నాటడం వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు.

**సిద్దిపేట మున్సిపాలిటీలో..**
సిద్దిపేటలో మునిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి ఆదివారం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ వార్డులలో కౌన్సిలర్లు, అధికారులు, ప్రజలతో కలిసి మొక్కలను పంపిణీ చేయడంతో పాటు పలు వార్డుల్లో మొక్కలు నాటారు. 24వ వార్డులో మున్సిపల్ చైర్మన్, కమిషనర్ మహిళా సమాఖ్య భవనంలో గులాబీ, మల్లె, కరివేపాకు మొక్కలను నాటారు. నాటిన మొక్కలకు ఎరువు వేసి నీరు పోశారు. మొక్కలను నాటడమే కాదు నాటిన ప్రతి మొక్కను కంటికి రెప్పాల కాపాడాలన్నారు. అలాగే ప్రశాంత్‌నగర్ వైకుంఠధామంలో మున్సిపల్ అధికారులతో కలిసి మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు మొక్కలు నాటారు. 23వ వార్డులో కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ ఇంటింటికితిరుగుతూ మొక్కలు పంపిణీ చేశారు. వార్డు ప్రజలతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాజబోయిన యాదగిరి, మహిళా అధ్యక్షురాలు తిప్పనబోయిన సత్యవ్వ, వద్ద దయాకర్, కృష్ణ, నాగేందర్, కరుణాకర్, సిద్దుల వరప్రసాద్, శరత్‌కుమార్, లావణ్య పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు, అధికారుల దృశ్యం

**బెజ్జంకిలో...**
రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వాతంత్ర దినోత్సవ వజ్రోత్సవాలలో భాగంగా ఆదివారం మండల వ్యాప్తంగా సర్పంచ్‌లు, గ్రామస్తులు పెద్దఎత్తున మొక్కలు నాటారు. మండల కేంద్రంలోని బెజ్జంకిలో సర్పంచ్ ద్యావనపల్లి మంజుల బాలికల ఉన్నత పాఠశాల అవరణలో మొక్కలు నాటారు. అలాగే చీలాపూర్ గ్రామంలో సర్పంచ్ మొండయ్య అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర్మల పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో వడ్లూర్ సర్పంచ్ నలువాల అనిత, ఎంపిఓ విష్ణు, నాయకులు లింగాల లక్ష్మణ్, నలువాల స్వామి, స్కూల్ చైర్మన్ బోనగిరి లింగయ్య, వార్డు సభ్యులు లింగాల శ్రీనివాస్, ఎపిఓ రాజాబాబు, ఉపాధ్యాయులు నాగేశం, పంచాయతీ కార్యదర్శి ప్రణీత్, కారోబార్ బోనగిరి లక్ష్మణ్, బోనగిరి అర్జున్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

**సిద్దిపేట అర్బన్‌లో...**
సిద్దిపేట అర్బన్ మండలంలోని అయా గ్రామాల్లో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని అయా గ్రామాల్లో సర్పంచ్‌ల అధ్వర్యంలో మొక్కలు నాటి నాటిన మొక్కల సంరక్షణకు టీ గార్డ్సును ఏర్పాటు చేశారు. ఎల్లుపల్లి గ్రామంలో సర్పంచ్ జయశ్రీ రమేష్ అధ్వర్యంలో మంత్రి తన్నీరు హరీష్‌రావు పిలుపు మేరకు మొక్కలు నాటారు.

**సింగూరులో మొక్కలు నాటిన జడ్‌పి చైర్‌పర్సన్**

**పుల్కల్, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని సింగూరు గ్రామంలో మాస్ ప్లాంటేసన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, అదనపుకలెక్టర్ రాజర్షిషాలు హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అటవీ శాతం తక్కువగా ఉందని, అందుకు మొక్కలు విరివిగా నాటి వాటిని సంరక్షించుకుంటే ప్రయోజనం కలుగుతుందన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని జిల్లా పరిషత్ చైర్మన్ మంజూశ్రీరెడ్డి సూచించారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో 750 మొక్కలను నాటారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ది అధికారి శ్రీనివాస్‌రావు, డిపిఓ సురేష్‌మోహన్, జడ్‌పి సిఇఓ ఎల్లయ్య, అధికారులు జయదేవ్ ఆర్య, వామన్‌రావు, మధులత, శ్రీకాంత్ గౌడ్, నాయకులు నర్సింహారెడ్డి, ఆయా పంచా యితీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

**58 పాఠశాలల్లో నాటిన 533 మొక్కలు...**
జిల్లా కలెక్టర్, డిఇఓల ఆదేశాల మేరకు మండలంలోని ఆయా గ్రామాల్లోని 58 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ఆదివారం 533 మొక్కలు నాటారు. గతంలోనే ఆయా పాఠశాలల్లో 3976 మొక్కలు నాటి ఉన్నామని, ఆదివారం నాటిన మొక్కలతో 4509 మొక్కలు నాటినట్లు అయిందని మండల విద్యాధికారి డి అంజయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల సముదాయాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ప్రభాకర్, రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సిద్దిపేటలో మొక్కలు నాటుతున్న మంజులరాజనర్సు, రవీందర్‌రెడ్డి



బెజ్జంకిలో మొక్కలు నాటుతున్న సర్పంచ్



ఎల్లుపల్లిలో మొక్కలు నాటుతున్న సర్పంచ్ జయశ్రీ

## అవినీతికి పాల్పడిన మున్సిపల్ అధికారిని సస్పెండ్ చేయాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య

**గజ్వేల్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):**
ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నియోజకవర్గకేంద్రంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో వ్యాపార లైసెన్స్‌లలో అవినీతికి పాల్పడిన మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత రెండు రోజుల క్రింతం మున్సిపల్ అధికారులు మార్వాడీల షాపులకు లైసెన్స్‌లు జారీ చేయాల్సివుండగా అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని రాతపూర్వకంగా మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేశారని, అంతేకాకుండా మున్సిపల్ పరిధిలోని పలు వ్యాపారస్తులు, హోటల్స్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లకు ట్రేడ్ లైసెన్స్‌ల పేరుతో అవినీతికి పాల్పడుతున్న మల్లికార్జున్‌పై పూర్తి విచారణ జరిపించాలని, ఇంకా ఎవరైనా వ్యాపారులు వ్యక్తిగతంగా అదనపు రుసుము చెల్లించినట్లయితే మున్సిపల్ కమీషనర్‌కు తెలియజేయాలన్నారు. మున్సిపల్ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందని, గత రెండు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి పనులు మరియు మున్సిపల్ ట్రాక్టర్లు, వాహనాలు డీజిల్ వినియోగం, అంతిమయాత్ర వాహన వినియోగం అధికంగా లెక్కలు చెప్పినట్లు ఆరోపించారు. మున్సిపల్ అధికారులు ఎక్కడ పడితే అక్కడ వసూలు చేసుకుంటూ వీధి వ్యాపారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. వెంటనే సానిటరీ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.



చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న దృశ్యం(ఇన్‌సెట్‌లో ప్రత్యేక అలంకరణలో విద్యాసరస్వతీ అమ్మవారు

## భక్తులతో పోటెత్తిన విద్యాధరి క్షేత్రం

-చిన్నారులకు అక్షరాభ్యాసం

**వర్గల్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రం ఆదివారం భక్తులతో పోటెత్తింది. ఆదివారం సెలవు కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే చిన్నారులకు వందల సంఖ్యలో అక్షర స్వీకారాలు చేయించారు. అలాగే భక్తులు అమ్మవారిని దర్శించు కున్న అనంతరం అక్కడే ఉన్న శనైశ్చరాలయం, గణపతి, శ్రీవేంకటేశ్వర స్వామి,శివాలయం, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగ కుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించు కున్న భక్తులకు మహా అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖరశర్మసిద్ధాంతితో ఆలయ నిర్వాహకులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ సన్నిధిలో భక్తుల సందడి

**పాపన్నపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త:** ఏడు పాయల దుర్గాభవాని మాత సన్నిదిలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారి నామస్మరణ చేస్తూ మొక్కుబడులు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున అర్చకులు అమ్మవారికి అభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులు మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తల నీలాలు సమర్పించి మంజారీ చెక్‌డ్యాంలలో పుణ్య స్నానాలు ఆచరించి అమ్మవారికి ఒడిబియ్యం, డప్పుచప్పుళ్ల మధ్య బోనాల ఊరేగింపుతో వెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో విడిది గృహాలు ఫుల్ కావడంతో భక్తులు చెట్ల కింద, షామియానాలు వేసుకుని వంటావార్పు చేసుకోవాల్సి వచ్చింది. అమ్మవారి దర్శనానికి భక్తులకు ఇబ్బం దులు కలుగకండా ఆలయ కమిటి చైర్మన్ బాలగౌడ్, ఇఓ సార శ్రీనివాస్, ధర్మకర్తలు వెంకటేశం, యాదయ్య, శ్రీనివాస్‌రావు, నాగభూషణం, మోహన్‌రావు, ఆలయ సిబ్బంది చర్యలు తీసుకున్నారు. ఎస్ఐ విజయ్‌కుమార్ తన సిబ్బందితో ఆలయ పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.





ఏడుపాయల వనదుర్గాదేవికి హారతి ఇస్తున్న అర్చకుడు, దుర్గమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు

## సుల్తానాబాద్ పిఎసిఎస్ డైరెక్టరు మృతి

**సిర్గాపూర్, ఆగస్టు 21 ప్రభాతవార్త:**
సిర్గాపూర్ మండలం సుల్తానాబాద్ గ్రామానికి చెందిన నీరుడి హన్మయ్య మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్‌నాయకులు,ప్రస్తుతం పీఎసీఎస్ డైరెక్టర్‌గా కొనసాగుతూ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. అతని అంత్యక్రియలకు డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి పలువురు నాయకులు పాల్గొని నివాళులర్పిం చారు. శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ హన్మయ్య లేక పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు.

## బర్ధిపూర్ మాజీ సర్పంచ్ కృష్ణ మృతి

**ఝరాసంగం, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బర్ధిపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తెలుగు కృష్ణ కొన్ని రోజులుగా అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన 2006నుండి 2011వరకు సర్పంచ్‌గా పని చేశారు. బర్ధిపూర్ గ్రామ అభివృద్దికి తన వంతు కృషి చేశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందారు. ఆయన మృతి పట్ల జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్‌రావు ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపిటిసిలు సంతాపం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన మృద్ధురాలి మృతి

**ఝరాసంగం, ఆగస్టు 21, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన మృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి చెందింది. శనివారం ఝరాసంగంలో జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో సరసం గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల నాగమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది.

## రెండు కార్లు ఢీ... ఒకరు మృతి

### నలుగురికి తీవ్ర గాయాలు

**చిన్నకోడూరు, అగస్టు 21, ప్రభాతవార్త:** చిన్నకోడూరు మండలం మల్లారం గ్రామం వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో కారు డ్రైవర్ మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన అదివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్టో కార్ ఎపి 29 అర్ 4043 నంబర్ గల కారులో పెద్దపల్లి జిల్లా ధర్మరం మండలం రచ్చపల్లి నుంచి కరీంనగర్ మీదుగా హైదారాబాద్ వెళ్తుండగా మార్గ మద్యలో మల్లారం స్టేజి వద్ద రాంగ్ రూట్లో డివైడర దాటుకుంటూ టిఎస్ 22 జి222 నంబర్ గల కారు ఎదురుగా ఢీ కొనడంతో ఎపి 29 అర్ 4043 నంబరు గల కారు డ్రైవర్ సుధాకర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. అదే కారులో ప్రయాణిస్తున్న కుటుంబ సభ్యులు సుకన్య(30), సంజయ్(22), లస్య(10), అర్జున్(6) లకు తీవ్ర గాయాలు అయ్యాయి. చిన్నకోడూరు 108 సహాయంతో క్షతగ్రాతులను సిద్దిపేట జిల్లా అసుపత్రికి తరలించారు. ఈ మేరకు చిన్నకోడూరు పోలీసు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదంలో నుజ్జు నుజ్జుయైన కారు

## జిహెచ్ఎంసీ పరిధిలో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాలు

**డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి**



తార్నాకలో మొక్కలు నాటుతున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, ఆగస్టు 21 ప్రభాతవార్త: జిహెచ్ఎంసీ పరిధిలో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడుతున్నామని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా తార్నాక హనుమాన్‌నగర్‌లో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల గొప్పతనాన్ని అందరికి తెలిసేలా వజ్రోత్సవాలు జరుపుకుంటున్నామని చెప్పారు. జిహెచ్ఎంసీ పరిధిలో 4846 కాలనీల్లో మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. 600 నర్సిరీలల్లో 195లక్షల సీడింగ్‌తో మొక్కలను పెంచేం దుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ అర్బికల్చర్ వింగ్ ఏఇ. సింధుజతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కను నాటాలి



మొక్కలకు నీటిని పడుతున్న కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, ఆగస్టు 21 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధి రాజ్యలక్ష్మీ నగర్ ఆదివారం మొక్కలను నాటిన కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో సుమారు లక్ష మొక్కలను నాటి వాటిని సంరక్షించే భాధ్యతను తీసుకున్నానన్నారు. అదే విధంగా కాలనీలు, బస్తీలలో ప్రతి ఇంటి ముందు ఒక మొక్కను నాటాలని స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, మహిళలు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధిని మెరుగుపర్చుకోవాలి

**యూసుఫ్‌గూడ, ఆగస్టు 21, ప్రభాతవార్త :** యువత ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూడకుండా వారి కాళ్ళపై వారిని నిలబడేలా సొంత వ్యాపారాలు చేసుకోవడం అభినందనీయమని ఎమ్‌ఏ గఫర్ పటేల్ అన్నారు. ఎర్రగడ్డలో ఏ 1టీ కంపెనీని ఆమె ప్రారంభించారు ఇందులో దాదాపు 44 రకాల టీ పొడులు అందుబాటులో ఉంటాయని నగరంలో ఇది 8వబ్రాంచుగా ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. దీనికోసం ఈనెల 25వరకు ప్రతిరోజు లక్కీ డ్రా ఉంటుందని వినియోగదారులు ఈఅవకాశాన్ని ఉపయోగించు కోవాలని నిర్వాహకులు జట్కీ పటేల్, జాకీర్ పటేల్‌లు పేర్కొన్నారు.

## పబ్లిక్‌గార్డెన్‌లోని శివాలయంలో పూజలు



పూజ పూజచేస్తున్న భజరంగ్‌సేనా సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

**గన్‌ఫౌండ్రి, ఆగస్టు 21, ప్రభాతవార్త :** శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం పబ్లిక్‌గార్డెన్‌లోని శివాలయంలో తెలంగాణ భజరంగ్‌సేనా, పాలభిషేకం తదితర పూజలను చేశారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎస్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త, ప్రవీణ్‌దూబే, రాజేందర్ మహిళామోర్చ జనరల్ సెక్రటరీ రంజనీ, సూర్యశుక్లా, కృష్ణ, బాస్కర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రాగరాగిణి ఆధ్వర్యంలో 'గీత కదంబం'

**చిక్కడపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త :** రాగరాగిణి సాహితీ, సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 'గీత కదంబం' కార్యక్రమం ఆ సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి. రమణకుమారి, ఎంవి.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రసిద్ధ కవి, నటులు, గాయకులు డాక్టర్ అక్కిరాజు సుందరామకృష్ణ హాజరవగా ఈ సందర్భంగా గాయనీ గాయకులు ఎం.వి.రమణకుమారి, ఎం.వి.సుబ్బలక్ష్మి, గంటి విశాలాక్షి, కర్రా శ్రీనివాస్, కెఎన్‌వి.సుబ్రహ్మణ్యం తదితరులు అద్భుతంగా గానం చేశారు.



సికింద్రాబాద్ ఇంద్రానగర్, రాణిగంజ్‌లోని కట్టమైసమ్మ దేవాలయంలో బోనాల జాతరకు హాజరైన టీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ, ఆలయం అధ్యక్షుడు రాజేష్

## మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించాలి: ఎమ్మెల్యే వివేకానంద

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని మీనాక్షి ఎస్టేట్‌లో ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమంలో ఆదివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ పాల్గొని కాలనీ పార్కులో మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమకు ఉన్న స్థలంలో ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించాలన్నారు. రోజు రోజు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి నియోజకవర్గంలో అధిక సంఖ్యలో మొక్కలను నాటుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సోమేష్‌యాదవ్, సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, నాయకులు సిద్ధిరాములు, నరేందర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, రాజేష్, మంజుల, కల్పన, కృష్ణప్రసాద్, మురళీకృష్ణ,ప్రహ్లాద్, బాను తదితరులు పాల్గొన్నారు.



స్థానికులతో ఎమ్మెల్యే కెపి వివేకానంద్

**గణపతి విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**పేట్‌బషీరాబాద్..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని శాటిలైట్ టౌన్‌షిప్‌లో ఏర్పాటు చేస్తున్న సైన్‌బోర్డు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం కాలనీలో పునఃనిర్మాణం చేసిన గణపతి ఆలయంలో గణపతి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు సుధాకర్‌గౌడ్, నియోజకవర్గ టీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సోమేష్‌యాదవ్, టీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, కాలనీ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, ప్రేమ్‌నాగ్, పుప్పాల నాగరాజు, విద్యాసాగర్‌రెడ్డి, నాయకులు కుంట సిద్ధిరాములు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంపకం అవసరం

**వివేకానందనగర్ డివిజన్ కార్పోరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు**



మొక్కలు నాటుతున్న కార్పోరేటర్ రోజాదేవి

వివేకానందనగర్ కాలనీ, ఆగస్టు 21, ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటి ని పరిరక్షించు కోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ కార్పోరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పేర్కొన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆదేశాలతో డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్ హనుమాన్ దేవాలయం సమీపంలో కార్పోరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు ఆదివారం స్థానిక నాయకులు, జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ రోజాదేవి మాట్లాడుతూ మొక్కలు నాటడం జీవితంలో భాగం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బికల్చర్ సూపర్వైజర్ ప్రియాంక, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆంజనేయులు, మునీశ్వరరావు, వెంకట్, ప్రకాష్, రాజశేఖర్, వెంకట్‌రావు, రాజుబాబు, ప్రవీణ్, వినయ్, నీలాంబర్‌రావు పాల్గొన్నారు.

## రక్తదాతలకు పండ్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

జీడిమెట్ల, ఆగస్టు 21 ప్రభాతవార్త : సోమవారం మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ పరిధి అపురూపకాలనీ కాపు సంఘం కమిటీ హాల్లో మెగాపవర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని ఆదివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రారంభించారు. ఈ రక్తదాన శిభిరంలో మెగా అభిమానులు రక్తాన్ని దానం చేసి మెగాస్టార్ పై తమకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ రక్తదాతలకు పండ్లు, జ్యూస్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సోమేష్‌యాదవ్,సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, వాసు, రామకృష్ణారావు, కృష్ణమూర్తి, నరేందర్‌బాబు, సీతారం, శ్రీనివాస్, ఆదినారాయణ, యేసుబాబు, మురళి,నాని,రవి, లింగం తదితరులు పాల్గొన్నారు.

## నిఖిల్‌యాదవ్‌కు సన్మానం



చెక్కు అందచేస్తున్న బోయిని వెంకటేష్‌యాదవ్ తదితరులు

**బేగంబజార్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** అండర్–17 రెజ్లింగ్ ప్రపంచ చాంపియన్ షిప్ పోటిల్లో బ్రౌంజ్ మెడల్ సాధించిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన పిల్లన గోవిల నిఖిల్‌యాదవ్‌ను బాగ్యనగర్ శ్రీకృష్ణాజన్మాష్టమి ఉత్సవ సమితి ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించారు.ఇటలీలో జరిగిన రెజ్లింగ్ పోటిలో గెలుపుపొంది న నిఖిల్ యాదవ్‌ను భాగ్యనగర్ శ్రీకృష్ణాజన్మాష్టమి ఉత్సవ సమితి అధ్యక్షులు బోయిని వెంకటేష్‌యాదవ్ శాలువ కప్పి,51వేల రూపాయల చెక్కును ఉత్సవసమితి సభ్యులతో కలిసి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవసమితి ప్రతినిధులు సతీష్, రాజా, శ్రీశైలం, నీలందిలిప్‌యాదవ్, బోయిని కపిల్‌యాదవ్, ప్రవీణ్, హరీష్, బోయిని జశ్వంత్‌యాదవ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో వైభవంగా శ్యామ్ బాబా ఆర్జీ శోభా యాత్ర

**చార్మినార్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** పాతబస్తీలో శ్యామ్ దివానే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన శ్రీ శ్యాం బాబా అర్జీ శోభా యాత్ర అత్యంత వైభవంగా జరిగింది. గోషామహల్ నియోజకవర్గం శాసన సభ్యులు టి.రాజాసింగ్ శోభాయా త్రను ప్రారంభించారు. చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరం నుంచి ప్రారంబమైన అర్జీ హమారీ మర్జీ తుమ్హారీ శోభా యాత్ర మహేంద్ర హిల్స్‌కు చేరుకుంది. చార్‌కమాన్‌లో అగ్రవాల్ కుంభమేళ బంధు అధ్యక్షులు పంకజ్ కుమార్ అగర్వాల్ శాభాయాత్రకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్యామ్‌దివానే చారిటబుల్ ట్రస్ట్ సలహాదారులు అరుణ్ డాకోతియా, చైర్మన్ రమాకాంత్ గోయల్, ట్రస్టీ ప్రవీన్ అగర్వాల్, కోశాధికారి రూపేష్ సింగానియాలు పాల్గొన్నారు.



శోభాయాత్రకు అగ్రవాల్ కుంభమేళ అధ్యక్షులు ఫంకజ్ కుమార్ స్వాగతం పలుకుతున్న దృశ్యం

## స్వర్గీయ డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి జయంతుత్సవ సభ

**చిక్కడపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త :** యువభారతి, యువభారతి ఫౌండేషన్, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి 93వ జయంతుత్సవ సభ ఆదివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో చేగొండి రామజోగయ్య 'చేగొండి కథాకదంబం'(2,3 బాగాలు) ఎర్రా ప్రగడ రామకృష్ణ 'నేర్పుగా జీవించడం ఎలా' గ్రంథాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సుప్రసిద్ధ సాహితీవేత్త డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య హాజరై ఈ గ్రంథాలను ఆవిష్కరించి ప్రసంగించారు. డాక్టర్ ఆచార్య ఫణీంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంథాలను ఎ.నాఏశ్వరరావు పరిచయం చేశారు. ఈ కార్యక్రమానికి ముందు స్వర్గీయ డాక్టర్ ఇరివెంటి కృష్ణమూర్తి పురస్కారాలను టి.ఉదయవర్లు, డాక్టర్ సంగనభట్ల నర్సయ్య, డాక్టర్ గుమ్మన్నగారి బాలశ్రీనివాసమూర్తిలకు అందించగా, డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య, స్వరాజ్యలక్ష్మి 'ధర్మనిధి' పురస్కారాలను ఎస్.వెంకటేశ్వరరావు, ఆచార్య వంగపల్లి విశ్వనాథం, ఎర్రాప్రగడ రామకృష్ణలకుఅందించి గౌరవించారు. 'నేర్పుగా జీవించడం ఎలా' తొలిప్రతిని శ్రీపతి కామేశ్వరికి అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జీడిగుంట వెంకటరావు, మలపాక పూర్ణచంద్రరావు, ఎ.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిజాంపేట్, ఆగస్టు 21 ప్రభాతవార్త : చెట్ల కొమ్మల తొలగింపుకై 33/11 కేవీ మరమ్మత్తుల కారణంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రశాంతిహిల్స్ సబ్‌స్టేషన్, లేక్‌వ్యూ కాలనీ ఫీడర్ పరిధిలోని 60ఫీట్ రోడ్డు, శివసాయి టెంపుల్, ఓల్డ్ విజేత సూపర్ మార్కెట్, పంచవటి ఏరియా,ఎన్టీఆర్ పార్కు పక్క ప్రాంతం,లేక్ వ్యూ కాలనీ ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం1గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదు. డాక్టర్స్ కాలనీ, మధురానగర్ ఫీడర్ల పరిధిలోని శిల్పా లే అవుట్, రోజా హౌసెస్,హిమగిరి, ఇన్‌కాయిస్ రోడ్డు, కాకతీయహిల్స్, కెనరా బ్యాంకు, కరాచి బేకరి, మోర్ సూపర్ మార్కెట్, రిలయన్స్ ట్రెండ్స్,ఆంధ్ర బ్యాంక్ వెనుకప్రాంతాలు, డాక్టర్స్‌కాలనీ, మిథిలా నగర్ రోడ్డు తదితర ప్రాంతాలలో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ నిలిపివేయబడుతుంది. కావున ప్రజలు సహకరించాలని విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి - చైర్మన్ ఆకుల లలిత



వైద్యశిబిరంలో పాల్గొన్న ఆకుల లలిత, సౌత్ జోన్ అడిషనల్ డిసిపి ఆనంద్

**చార్మినార్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ఉమెన్స్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఆకుల లలిత అన్నారు. 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలు సందర్భంగా ఉప్పుగూడ హనుమాన్‌నగర్‌లో ఆదివారం పాతనగర మున్నూరు కాపు సంఘం ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలు వల్ల ప్రజలకు అన్ని విధాల ఉపయోగం కలుగుతుందని ఆమె తెలియజేశారు. దక్షిణ మండలం అడిషనల్ డిసిపి ఆనంద్ మాట్లాడుతూ పాతబస్తీలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు అభినందిస్తున్నానని తెలిపారు. పాతబస్తీలోని పలు ప్రాంతాలకు చెందిన వందలాది మంది ప్రజలకు ఉచితంగా గుండె, డెంటల్, కంటి పరీక్షలతో పాటు షుగర్, టుడికో, ఇసిజి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాతనగర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీరాములు, వర్కింగ్ ప్రెశిడెంట్ తిరుపతి శివకుమార్, రాజేష్ మెడికల్ హాల్ ఎండి రామకృష్ణ, మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు గుంటి మంజలు రాణి, తిరుపతి శ్రీనివాస్‌రావు, ప్రభాకర్‌రావుతో పాటు వైద్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

**బేగంబజార్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విషయంలో రాజీలేని పోరాటం చేస్తామని తెలంగాణ నాన్ గజిటెడ్ కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి ఆర్.ప్రతాప్‌లు తెలిపారు. విద్యాశాఖలో కారుణ్య నియామకాలతోపాటు ప్రమోషన్లు పొందిన సందర్భంగా కేంద్ర సంఘం అధ్యక్షులు ఎం.రాజేందర్, ఆర్.ప్రతాప్‌లను శాలువ కప్పి టిఎన్‌జిఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం. ముజీబ్‌హుస్సేన్, ఉపాధ్యక్షులు కె.ఆర్. రాజ్‌కుమార్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓ ప్రతినిధులు ఎం.బాస్కర్, రవి, వెంకటేష్, బి.శ్రీనివాస్, రమేష్, కృష్ణ, పరమేశ్వర్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



టిఎన్‌జిఓ కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి ఆర్.ప్రతాప్‌లను సన్మానిస్తున్న దృశ్యం

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న నిజాంపేట మేయర్

నిజాంపేట్, ఆగస్టు 21 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి ఇంద్రన్న కాలనీ పోచమ్మ తల్లి ఆలయంలో ఆదివారం నిర్వహించిన భోనాల ఉత్సవానికి మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆగం పాండు ముదిరాజ్, చిట్ల దివాకర్, సీనియర్ నాయకుడు కాసాని వీరేష్ ముదిరాజ్, రామ్మోహన్‌రెడ్డి, సయ్యద్ సలీం, కృష్ణ, రమేష్, షకీల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



పోచమ్మ తల్లిని దర్శించుకున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి

**నిజాంపేట్..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్, కమిషనర్ వంశీకృష్ణలకు జర్నలిస్టు కాలనీ అధ్యక్షుడు ముక్కర్ల లాలయ్య వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టు కాలనీ నుంచి శ్రీశ్రీశ్రీ చర్ల ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణం మరకు సీసీ రోడ్డు మంజూరైన రోడ్డు నిర్మాణానికి లత లేక్‌వ్యూ బిల్డింగ్ యజమానికి అడ్డుకుంటున్నారని తెలియజేశారు. అంతేకాకుండా శ్రీచైతన్య కళాశాల సమీపంలో లోతైన గుంత తీయడంతో ప్రమాదకరంగా మారింది. ఆ గుంత వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి కావున ప్రత్యేక శ్రద్ధ వహించి గుంతను మూసివేసి అమ్మవారి ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మించాలని కోరారు. అదే విధంగా గణేష్, బతుకమ్మ నిమజ్జనాలకు ప్రత్యేక ఘాట్లు నిర్మించాలని వినతి పత్రంలో విన్నవించారు. వినతి పత్రం అందించిన వారిలో కాలనీ కార్యదర్శి కె.వెంకట్ ఉన్నారు.

## మునుగోడు ఎన్నికల అనంతరం కెసిఆర్ పతనం ఖాయం

వివేకానందనగర్‌కాలనీ, ఆగస్టు 21, ప్రభాతవార్త : మునుగోడు ఎన్నికల ఫలితాల అనంతరం టిఆర్ఎస్ ముఖ్యమంత్రి కెసిఆర్ పతనం ఖాయమని శేరిలింగంపల్లి బిజెపి ఇంచార్జ్ గజ్జల యోగానంద్ అన్నారు. మునుగోడులో ఆత్మగౌరవ సభకు చందానగర్ డివిజన్‌లోని గొల్లపల్లి రంగారెడ్డి గార్డెన్ నుండి శేరిలింగంపల్లి డివిజన్ చందానగర్ డివిజన్ నాయకులు కర్యాకర్తలతో కలిసి శేరిలింగంపల్లి అసెంబ్లీ, కంటెస్టెంట్ ఎమ్మెల్యే గజ్జల యోగానంద్ పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలిసి ఆదివారం బయలుదేరారు. ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ మునుగోడులో బిజెపి గెలుపు ఖారారు అయ్యిందని, కేంద్రమంత్రి అమిత్‌షా మునుగోడుకు వస్తున్నారన్న భయంతో ఒకరోజు ముందు మునుగోడులో సీఎం కెసిఆర్ నిర్వహించన సభలో సెంటిమెంట్ మాటలు మాట్లాడారన్నారు. ఎన్ని మాటలు చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితిలేదన్నారు. తెలంగాణ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని, ప్రధాని నరేంద్రమోడి నాయకత్వాన్ని బలపర్చేందుకు జనం సిద్ధంగా ఉన్నారన్నారు. దుబ్బాక, హుజూరాబాద్‌లో ఏం జరిగిందో మునుగోడులోను అదే జరుగుతుందని, టిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సభకు రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది గోవర్ధన్‌గౌడ్, బుచ్చిరెడ్డి, కాంచన కృష్ణ, రాజుశెట్టి కురుమ, గొల్లపల్లి రాంరెడ్డి, మహిపాల్‌రెడ్డి, మారం వెంకట్, బొబ్బ నవతారెడ్డి, రాకేష్‌దుబే, జి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మునుగోడుకు ర్యాలీగా బయలుదేరుతున్న యోగానంద్

## కబ్జాదారుడి వ్యాఖ్యలు హాస్యాస్పదం

**ఎమ్మెల్యే మైనంపల్లిపై అబాండాలు వేస్తే సహించేది లేదు**

**జిలానీకి భూమే లేదని ఎంహెచ్ఆర్ కాలనీ అసోసియేషన్ స్పష్టీకరణ**

అల్వాల్, ఆగస్టు 21 ప్రభాతవార్త: కలలో కూడా ఊహించని విధంగా తమకు అండగా నిలిచి ఇళ్ళ స్థలాలను రక్షించిన వ్యక్తి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అని ఎంహెచ్ఆర్ కాలనీ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది. శనివారం అసోసియేషన్ ప్రతినిధులు మీడియా సమావేశం నిర్వహించారు. తమ ఇంటి స్థలాను ఆక్రమించుకునే ప్రయత్నం చేసిన వ్యక్తి అజీజ్ జిలానీగా వారు పేర్కొన్నారు. ఆక్రమణలు నుంచి స్థలాలను రక్షించడంలో ఎమ్మెల్యే చూపిన చొరవ జీవితంలో మరిచి పోలేనిదని వివరించారు. తమకు చెందిన భూమిని ఎమ్మెల్యే అయన అనుచరులు ఆక్రమించుకున్నారని జిలానీ ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జిలానీకి పాకాలకుంట సర్వే నెంబర్లు 579, 578, 576తో సంబందం ఏమిటని ప్రశ్నించారు. ఆయనకు ఇక్కడ భూమే లేనప్పుడు హెంహెచ్ఆర్ కాలనీ గురించి మాట్లాడే హక్కు ఎక్కడదన్నారు. నాలుగు దశాబ్దాలు క్రితం నవ భారత్ కోఆపరేటీవ్ సొసైటీ నుంచి ఇంటి స్థలాలు కొనుగోలు చేశామని వివరించారు. అనంతరం యుఎలసి పరిధిలోకి వచ్చాయన్నారు. కాలనీలోని ప్రతి ఒక ప్లాటుకు యుఎలసి, ఎల్ఆర్ఎస్ అనుమతులు ఉన్న నేపథ్యంలోనే ప్రస్తుతం నిర్మాణాలకు అనుమతులు మంజూరు అవుతున్నాయని చెపా ్పరు. 2020 మార్చి నెలలో ప్లాట్లు అక్రమణకు ప్రయత్నాలు జరిగిన నేపథ్యంలో విషయం స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తెచ్చామన్నారు. తనకు ఉన్న పలుకుబడితో ఆక్రమణల నుంచి తమ ప్లాట్లును ఎమ్మెల్యే రక్షించారని స్పష్టం చేశారు. భవిష్యత్తులో తమ కాలనీకి చెందిన వ్యవహారంలో ఎమ్మెల్యే పేరును జిలానీ తీసుకుని వస్తే పరువు నష్టం దావా వేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విజయ్ రాజు, కోశాధికారి శ్యామ్‌సుందర్, ఎగ్జిక్యూటీవ్ సభ్యులు ప్రణయ్, భాస్కర్ రెడ్డి ప్రతినిధులు సిబి లక్ష్మణ్ ఇతరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

**మాజీ కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి**

వివేకానందనగర్‌కాలనీ, ఆగస్టు 21, ప్రభాతవార్త : రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా ఉండాలని కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి అన్నారు. గురువారం కెపిహెచ్‌బి కాలనీ రమ్యాగ్రౌండ్‌లో డాక్టర్ పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని పి.హెచ్.ఆర్ యూత్ రది, తోట రమేష్, పట్లొళ్ళ సాయినాథ్‌రెడ్డి, నరేష్ నాయుడు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలాజీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పన్నాల కావ్యరెడ్డి హాజరై చిరంజీవి బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు వంద మందికి పైగా రక్తదానం చేశారు. అనంతరం కావ్యరెడ్డి మాట్లాడుతూ చిరంజీవి ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆయన చేసే సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. చిరంజీవి ప్రజలకు సేవలు చేస్తూ నిండు నూరేళ్ళు జీవించాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, కొండల్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చిన్న, గంధం రాజు, వరలక్ష్మీ, సరస్వతి, లక్ష్మీ, లహరి, సుబ్బు, విజయ్, రాజారెడ్డి పాల్గొన్నారు.

## శ్రీరామాంజనేయ స్వామి దేవాలయంలో సామూహిక కుంకుమార్చన

**యూసుఫ్‌గూడ, ఆగస్టు 21, ప్రభాతవార్త :** శ్రావణ మహోత్సవాలలో భాగంగా వెంగరావునగర్ ప్రధాన రహదారిలోని శ్రీరామంజనేయ స్వామి దేవస్థానం శ్రీదుర్గాభవానీ అమ్మవారికి ఆదివారం బహుళ దశమి రోజున ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రత్యేకంగా సామూహిక రక్షాకుంకుమార్చనం నిర్వహించగా చుట్టు ప్రక్కల ప్రాంతాలనుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ దేవదాయ ధర్మధాయ శాఖ చైర్మన్ నాలం సుజాత, ధర్మకర్త డి.మధుకర్, వైవిఎల్ఎన్‌వి ప్రసాద్ శర్మ, దిలీప్ కుమార్ దీక్షితులు తదితరులు పాల్గొన్నారు.



కుంకుమార్చనంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ నాలం సుజాత

## రజక జాతి సమస్యల పరిష్కారానికి పోరాటమే శరణ్యం

**- సామాజిక న్యాయ జేపీసీ చైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్**

**చిక్కడపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త :** జాతీ సమస్యల పరిష్కారం కోసం చాకలి ఐలమ్మ విజ్ఞానకేంద్రం నిరంతరం పోరాటాలు సాగించాల్సిన అవసరం ఉందని సామాజిక న్యాయ జేపీసీ చైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ అన్నారు. చాకలి ఐలమ్మ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహిరంగ సభ కేంద్రం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ.సైదులు రజక అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్‌కుమార్, నేషనల్ కోఆర్డినేటర్ నరేశ్‌కుమార్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు బి.విక్రమ్, ఎ.సోమయ్య, హన్మకొండ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆర్.లక్ష్మీనారాయణ, కోశాధికారి సదానందం, కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపల్లి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి మూడరాజు యా కయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వడకొండ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. నాటి నుంచి నేటి వరకు రజక జాతి అన్నిరంగాల్లో వెనుకబడి పోయందని, ఈతరుణంలో ఆర్థికంగా 17శాతం, విద్యాపరంగా 17శాతం, రాజ్యాధికారం సున్నాశాతం, ఉపాధి 21శాతం ఇలా అన్ని రంగాల్లో ఈ వర్గాలు వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. భావితరాలకే ఏమి ఇవ్వదలచుకున్నాం, ఎలాంటి మార్గాలు వేయాలి, కలిసికట్టుగా ఐకమత్యంతో విజయందిశగా ముందుకు వేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ కేంద్రం ద్వారా నిరంతరం జాతి సమస్యలపై, జాతి అభివృద్ధికోసం, యువ తరానికి మంచి మార్గాలు చూపించే విధంగా కార్యక్రమాలు రూపొం దించాలని పేర్కొన్నారు.



మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**

**హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మున్సిపాలిటీలోని 17వ వార్డులో నిర్వహించిన ప్రతి ఆదివారం 10 గంటల పది నిమిషాల కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న మాట్లాడుతూ పట్టణ ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంతేకాకుండా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో బ్లీచింగ్ ఫౌడర్, దోమల నివారణ మందు, ఆయిల్ బాల్ స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా నిర్వహించే పది నిమిషాల కార్యక్రమం ద్వార ఇంటి పక్కన వారు సైతం సీజనల్ వ్యాదులు,డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్య లాంటి వ్యాదుల బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు వల్లపు రాజు, బొజ్జ హరీష్, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్,కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి,అయూబ్,కమిషనర్ రాజమల్లయ్య, ఎస్ఐ నాగరాజు, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రవికుమార్ పాల్గొన్నారు.

**నాటిన ప్రతీ మొక్కను సంరక్షించుకోవాలి**

నాటిన ప్రతీ మొక్కను సంరక్షించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు.ఆదివారం వజ్రోత్సవాల్లో భాగంగా పట్టణంలోని 6,17,19వ వార్డుల్లో చెట్లు నాటే కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి హాజరైన వారు మొక్కలు నాటి మాట్లాడుతూ పట్టణంలోని ప్రతీ ఒక్కరు ఇండ్ల చుట్టు పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటడంతో పాటు ప్రతీ మొక్కను కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు పున్న లావణ్య సది,వల్లపు రాజు,బొజ్జ హరీష్,మాజీ ఎంపిపి ఆకుల వెంకట్,కోఆప్షన్ సభ్యులు,మున్సిపల్ కమిషనర్ రాజమల్ల్య పాల్గొన్నారు.

## విద్యార్థిపై దాడిచేసినవారిపై చర్యలు తీసుకోవాలి

**-లంబాడి హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ రాజునాయక్**



మాట్లాడుతున్న రాజునాయక్

**హుస్నాబాద్, ఆగస్టు 21,ప్రభాతవార్త:** హుస్నాబాద్‌లోని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి లావుడ్య శ్రీధర్‌పై గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి దాడి చేయడాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజునాయక్ మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఎనమిద తరగతి చదువుతున్న లావుడ్య శ్రీధర్‌పై శనివారం రాత్రి విద్యార్థి బంధువులమని చెప్పి పాఠశాల నుండి బయటకు తీసుకువచ్చి మద్యం తాగించి దాడి చేయడంతో పాటు చిత్ర హింసకు గురిచేశారన్నారు. విద్యార్థిపై దాడిచేసిన వ్యక్తులను పోలీసులుగుర్తించి వారిపై ఎస్సి,ఎస్టి కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రాత్రి సమయంలో పాఠశాలలో విధులు నిర్వహించని హెచ్ఎం, వార్డెన్, పిఈటిలను బాధ్యులను చేస్తూ వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. 24 గంటల్లో విద్యార్థిపై దాడి చేసిన దుండగులతో పాటు పాఠశాల అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోని పక్షంలో నేడు(సోమవారం )రోజున పాఠశాల ముందు లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యంనాయక్,నాయకులు భ్యూ వీరన్న నాయక్, సీనునాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజునాయక్, రమేష్‌నాయక్, రవిందర్‌నాయక్, శ్రీకాంత్ నాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంగనాయకస్వామి వార్షికోత్సవ వేడుకలు

**జగదేవ్‌పూర్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):**



రంగనాయకస్వామి ఆలయం వద్ద హోమం నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో వెలసిన శ్రీరంగనాయకస్వామి ఆలయ 10వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు గణపతిపూజ, నవగ్రహ, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, శివాభిషేకం, హోమం నిర్వహించారు. కాగా గ్రామానికి చెందిన పానుగంటి బ్రహ్మం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పానుగంటి రాజు మాట్లాడుతూ ఎన్నో వందల సంవత్సరాల చరిత్ర కలిగిన రంగనాయకస్వామి ఆలయం ప్రసిద్ధి చెందినదని, ఈ ఆలయం ముందున్న గుండం అత్యంత ప్రత్యేకమైనదని, గ్రామంలోని ప్రజలు పూర్వకాలంలో చర్మ వ్యాధులతో బాధపడుతుంటే గుండం నీటిలో స్నానాలు ఆచరిస్తే చర్మ వ్యాధులు తగ్గిపోయాయని ఇప్పటికి గ్రామ ప్రజలకు ఎవరికైనా చర్మ వ్యాధులు వస్తే గుండం నీటిలో స్నానం ఆచరిస్తే తగ్గుతాయని నమ్మిక. ఇలాంటి ప్రాముఖ్యమైన పురాతనమైన ఆలయాన్ని పది సంవత్సరాల క్రితం దాతల సహకారంతో పునర్నిర్మాణం చేయడం జరిగిందని, ఆలయం మరింత అభివృద్ధి చేయడానికి దాతలు కానీ, ప్రభుత్వం కానీ ఆర్థిక సహకారం అందించి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాచర్ల నరేష్, ఎంపిటిసి మాసూరి కావ్యదర్గయ్య, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, అన్నదాన దాత వీరబ్రహ్మం, గ్రామస్తులు నాగయ్య, సంతోష్, చిలుముల కృష్ణ, శ్రీను, పర్వతాలు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందజేత

మర్కుక్, ఆగస్టు 21 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాతూరు గ్రామానికి చెందిన మన్నెబోయిన స్వామి, మంజుల దంపతుల కూతురు దీపిక వివాహానికి ఎంపిపి పాండుగౌడ్, జెడ్పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ అరుణనర్సింలుతో కలిసి పుస్తెమట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసిసెల్ ఉపాధ్యక్షుడు ఉప్పరి కృష్ణ, వార్డు సభ్యులు భాస్కర్, కుమార్, బలరాం, రమేష్, భాస్కర్, శ్రీను, స్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాములపర్తిలో పుస్తెలు, మెట్టెల పంపిణీ

**మర్కుక్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన పెద్దబోయిని కృష్ణవేణి, యాదగిరి దంపతుల కూతురు నిహారిక వివాహానికి ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు మ్యాకల కనకయ్యముదిరాజ్ తన సొంత ఖర్చుతో పుస్తెమట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు కర్ణాకర్, పాములపర్తి టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మహేష్‌ముదిరాజ్, యూత్ విభాగం అధ్యక్షుడు మురళి, నర్సింలు, కర్ణాకర్, ప్రభాకర్, మహేష్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**అక్కన్నపేట,ఆగస్టు 21,ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఎంపిపి మాలోతు లక్ష్మి భీలునాయక్ అన్నారు.ఆదివారం రోజున స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని అక్కన్నపేట మండలంలోని అంతకపేట గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఇర్రి లావణ్య రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి హాజరై మొక్కలు నాటి మాట్లాడారు.అనంతరం మాట్లాడుతూ మండలం లోని ప్రతీ ఒక్కరు కనీసం ఒక్క మొక్కను నాటి,నాటిన మొక్క సంరక్షణ బాద్యతలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివొ సత్యపాల్‌రెడ్డితో పాటు ఎంపిసిటి,ఎపివొతో పాటు పాల్గొన్నారు.

**మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు**

**వర్గల్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):**

భారత స్వాతంత్ర 75వ వజ్రోత్సవాల్లో భాగంగా వర్గల్ మండలకేంద్రంలో జెడ్‌పిటిసి బాలమల్లు యాదవ్, ఉపసర్పంచ్ పసుల రమేష్‌ముదిరాజ్, ఎంపిడిఓ మేరీ స్వర్ణకుమారిల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి బాలమల్లు యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమవంతుగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి పల్లె పచ్చదనంతో స్వాగతం పలుకుతున్నాయని అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతిచోట మొక్కలు నాటడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వార్డుమెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



అక్కన్నపేటలో మొక్కలు నాటుతున్న ఎంపిపి



వర్గల్‌లో మొక్కను నాటుతున్న జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్

## జలహనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

**నర్సాపూర్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామశివారులో వెలిసిన శ్రీజలహనుమాన్ ఆలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని శ్రీ జలాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్ చారి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ పూజారులు రాధకృష్ణ పంతులు శివ, రాజులతో వేదమంత్రల మధ్యన జల ఆంజేయస్వామికి చందనలేపనం, పంచామృతం వంటి ప్రత్యేక పూజా కార్యక్రమా ఘనంగా జరిగాయి. అనంతరం మధ్యహ్నం అన్నదానం కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. శ్రావణం మాసం పురస్కరించుకొని ఈ ఆలయానికి భక్తులు పెటెత్తారు. ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్ చారి భక్తులకు ఎటువంటి ఆసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు

**కొత్తూర్, ఆగస్టు 21 ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా, విగ్రహాల ఊరేగింపు కార్య క్రమం గ్రామ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్నది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి, హరిత దంపతులు పాల్గొన్నారు. ఆలయాల పూజా కార్యక్రమాలు ఎంపీపీ పర్యవేక్షణలో అంగరంగ వైభోవంగా ఊరేగింపు పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కమిటీసభ్యులు తెలిపారు. మల్లాపూర్ గ్రామంలో పున:నిర్మాణం చేపట్టిన దేవాలయాలు జడల మైసమ్మ, పోచమ్మ, భవానిమాత, సూర్యచంద్రుల ఆలయాల విగ్రహ ప్రతిష్టాపన ఆదివారం, సోమవారం ఘనంగా నిర్వహించనున్నారు. ఈకార్యక్రమాలు ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. మల్లాపూర్‌లో పండుగ వాతావరణం నెలకొల్పిందని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.... మల్లాపూర్‌లో జరిగే విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. అమ్మవారుల కృపకు పాత్రులు కావాలని ఎంపీపీ సూచించారు. జడల మైసమ్మ, పోచమ్మ, భవానిమాత, సూర్య చంద్రుల విగ్రహాల ప్రతిష్ఠాపన పూజారి వీరేశం పంతులు ఆధ్వర్యంలో పూజ కార్యక్ర మాలు నిర్వహించడం జరుగుతుంది. ఈకార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, మహిళలు, భక్తులు ఉన్నారు.

## చెట్లతోనే కాలుష్య నివారణ : సర్పంచ్

**దోమ, ఆగస్టు 21 ప్రభాతవార్త :** చెట్ల పెంపకంతోనే కాలుష్యనివారణ జరుగుతుందని దోమ సర్పంచ్ రాజిరెడ్డి అన్నారు.ఆదివారం దోమలోని కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాల ఆవరణలో మొక్కల పెంపకంలో పాల్గొన్నారు. ఈసందర్భముగ వారు మాట్లాడుతూ చెట్ల ద్వారానే మనుగడ సాధ్యమని సూచించారు. ప్రతి గ్రామములో మొక్కల పెంపకం చేయుటకు ప్రతి ఒక్కరు ముందుకురావాలని తెలిపారు. ప్రభుత్వం హరితహారంతో బాగంగా ప్రతి గ్రామములో నర్సరీలో మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. విరివిగా మొక్కల పెంపకం చేపట్టాలని అన్నారు. ప్రతి మొక్కకు బయో పిన్సింగ్ చేయాలని పీల్డ్‌అసిస్టెంట్లకు సూచించారు.

## మెదక్ జిల్లా కేంద్రానికి ఒక్క బస్సు వేయరా?

**అల్లాదుర్గం, ఆగస్టు 21, ప్రభాతవార్త:** అల్లాదుర్గం మండలం నుండి నూతనంగా ఏర్పడిన మెదక్ జిల్లా కేంద్రానికి ఒక్క బస్సు కూడా వేయకపోవడంతో మండల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం, జిల్లా ఎస్పీ, జిల్లా ఉన్నతాధికారులు కార్యాలయాలు ఉన్నప్పటికి పలు పనులపై మెదక్ వెళ్ళాలన్న ఒక్క బస్సు సౌకర్యం కూడా నేరుగా వెళ్లడానికి లేవు. మండల సర్వసభ్య సమావేశంలో ఈ బస్సుల విషయమై సభ్యులు జిల్లా కేంద్రానికి బస్సులు వేయాలని కోరినప్పటికి ఆర్టీసీ సంబంధిత ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. పేరుకే జిల్లా కేంద్రం కనీసం మెదక్ డిపో నుండి మండల కేంద్రాలకు బస్సు సౌకర్యం కల్పించడంలో ఆర్టీసీ అధికారులు పూర్తిగా విఫలమైయ్యారని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రయాణీకుల సౌకర్యర్థం మారుమూల గ్రామాలకు సైతం బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని ఆర్టీసీ అధికారులు ప్రకటను చేసినప్పటికి మండల కేంద్రానికి బస్సులు దిక్కులేదు... గ్రామీణ ప్రాంతాలకు ఎక్కడ నడిపిస్తున్నారని మండలంలోని పలు గ్రామాల ప్రజలు అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల సర్వసభ సమావేశం నిర్వహించినప్పుడు నారాయణఖేడ్ ఆర్టీసీ అధికారులు వస్తున్నారే తప్పా... జిల్లా కేంద్రమైన మెదక్ ఆర్టీసీ డిపో నుండి ఏ ఒక్క ఆర్టీసీ అధికారి ఇప్పటివరకు రాకపోవడంతో సభ్యులు సహితం ఆర్టీసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన మండల ప్రజల బాధలను గుర్తించి మెదక్ జిల్లా కేంద్రం నుండి అల్లాదుర్గం వరకు ఆర్టీసీ బస్సులను నడిపి ప్రయాణీకులకు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుచున్నారు.

## పులి సంచరిస్తుంది .. తస్మాత్ జాగ్రత్త..!

**- భయం గుప్పిట్లో రంగాపూర్ గ్రామస్థులు**

**నందిగామ, ఆగస్టు 21, ప్రభాతవార్త :**

సంచనాలకు మారుపేరైన రంగా పూర్ శివారులోని ప్రాంతాల్లో పులి సంచరిస్తుందన్న పుకార్లు షికార్లు కొట్ట డంతో ఈ ప్రాంత వాసులు అనుక్షణం భయం గుప్పిట్లో గడుపుతున్నారు. సలే ్వంద్రిగూడ గ్రామానికి చెందిన నాగుల శేఖర్ అనే ప్యాసింజర్ ఆటోడ్రై వర్‌కు గురువారం అర్థరాత్రి మల్లయ్య చెరువు కల్లర్టు వద్ద అగుపించింది. ఊరికి ఆనుకుని మల్లయ్య చెరువు పక్కనే చెరువుకట్టను ఆనుకుని అడవిని తలపించే పిచ్చిమొక్కలు, కాకులు సైతం దూరనంతగా ఎపుగా పెరగ డంతో అనేక రకాల వణ్యప్రాణులకు ఆనుకుని పచ్చని వ్యవసాయ పంట పొలాలు రియల్ ఎస్టేట్ భూములు ఉన్నాయి. ఇదిలా ఉంటే శనివారం సాయంత్రం ఆర్ఎస్టీల్ శివారు ప్రాంతంలో కార్మికులకు పులి అగుపిం చిందని భయంతో వారు పరుగులు తీసినట్లు స్థానిక ప్రజలు భయాం దోళలను వ్యక్తం చేస్తున్నారు. మేకగూడ శివారు వ్యవసాయ భూముల్లో సైతం ఈ పులి సంచరిస్తుందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఎప్పుడు ఏ క్షణాన ముప్పువాటిల్లుతుందోనని భయం నీడన గడుపుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు యుద్ధప్రాతిపదికన వణ్య ప్రాణులకు నెలవైన పిచ్చిమొక్కలను తొలగించి ప్రజల భయాన్ని తొలగించాలని కోరుతున్నారు.

# దళితుల భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదు

**కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు అతిమెల మాణిక్యం**

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 21, ప్రభాతవార్త:**

దళితుల భూముల జోలికొస్తే ఊరుకునేది లేదని దళితులంతా దండగట్టి ఉద్యమిస్తామని, దళిత రైతు శ్రీనివాస్ ఆత్మయత్నానికి మల్కాపూర్ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపెట్టి కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు అతిమెల మాణిక్యం అన్నారు. హత్నూర మండలం తుర్కల ఖానాపూర్ గ్రామంలోని సర్వేనెంబర్ 451 లో దళితులు నీరుడు శ్రీనివాస్, నీరుడి హనుమంతు, నీరుడి బిక్షపతి లు వ్యవసాయం చేసుకుంటున్న భూములను క్రీడా మైదానం కోసం మాల్కపూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, అధికారులు దౌర్జన్యం చేసి బెదిరింపులకు పాల్పడటంతో ఆదివారం దళితరైతు శ్రీనివాస్ పురుగుల మందు తాగి ఆత్మహత్యానానికి పాల్పడినాడు. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి జనరల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న శ్రీనివాస్‌ను కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు అతిమెల మాణిక్యం మాట్లాడుతూ 60 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకొని బతుకుతున్న దళితుల భూములను గుంజుకునే హక్కు ఎక్కడిదని అన్నారు. మల్కాపూర్ క్రీడ మైదానం కోసం తుర్కల ఖానాపూర్ గ్రామ దళితుల భూములను ఏలా లీసుకుంటారని అన్నారు. క్రీడా మైదానం కోసం రెవెన్యూ అధికారులు 20 గుంటలు అడిగితే రెండు ఎకరాల భూమిని గుంజుకోవడంలో మతలబ్ ఏంటి అన్నారు. మల్కాపూర్ గ్రామానికి అనుకొని వ్యవసాయం యోగం లేని ఐదు ఎకరాల భూమి ఉన్నప్పటికి దాన్ని వదిలేసి పక్క గ్రామంలోని దళితులు వ్యవసాయం చేసుకొని బతుకుతున్న భూములను గుంజుకోవడం దారుణమని అన్నారు. ఇదంతా అధికారులు, సర్పంచ్ కుమ్మక్కై రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం కొసమేనా అన్నారు. ఉన్న భూమి కొంత గుంజుకుంటున్నారని తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యానికి పాల్పడే పరిస్థితికి వచ్చిందని ఆయన ఆవేదనవ్యక్తం చేశారు. రైతులు వేసుకున్న పంటలను జెసిబిలు పెట్టి ధ్వసం చేశారని అన్నారు. ప్రజాప్రతినిధిగా ఉండి బాధ్యతతో వ్యవహరించాల్సిన సర్పంచ్ భాహితరహితంగా దళితులమీదికి జెసిబిలతో తీసుకెళ్లి దౌర్జన్యం చేయడం భయభ్రాంతులకు గురిచేయడం దారుణమని అన్నారు. సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ డిమాండ్ చేస్తుందని అన్నారు. దళితుల భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదని దండుగట్టి ఉద్యమిస్తామని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు అతిమెల మాణిక్యం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బి ప్రవీణ్ కుమార్, కెవిపిఎస్ నాయకులు దత్తు, శ్రీకాంత్, నర్సింలు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామగ్రామాన ముదిరాజ్ కమిటీల ఏర్పాటు

**జగదేవ్‌పూర్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):** ముదిరాజ్‌లకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు డిమాండ్ చేశారు. ఆదివారం మునిగడప, చాట్లపల్లి గ్రామాల్లో గ్రామ నూతన కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ముందుగా మునిగడప, చాట్లపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులతో సమావేశమై ముదిరాజ్‌ల సమస్యలపై చర్చించి ముదిరాజ్‌ల ఐక్యతకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై వివరించి తదనంతరం గ్రామ కమిటీలను ఎన్నుకోగా చాట్లపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా బరిగె నర్సింలు, ఉపాధ్యక్షులుగా చిలుముల నాగయ్య, బరిగె భాస్కర్, కార్యదర్శులుగా బరిగె బిక్షపతి, యూత్ అధ్యక్షులుగా కొంతం శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా జంగపల్లి నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా చిలుముల కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకోగా మునిగడప గ్రామ అధ్యక్షునిగా నర్ర స్వామి, ఉపాధ్యక్షులుగా పశువుల కిషన్, మహేందర్, ప్రధాన కార్యదర్శిగా మల్లేశం, కోశాధికారిగా కుక్కల మల్లేశం, కిష్టయ్య, సహాయ కార్యదర్శిగా నర్ర శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోగా వారికి మండల అధ్యక్షుడు రాగుల రాజు, యూత్ అధ్యక్షుడు హేమ సురేష్‌లు నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగదేవ్‌పూర్ మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ముదిరాజ్ కమిటీలను ఏర్పాటుచేసి ముదిరాజ్‌ల సమిష్టికి కృషి చేస్తూ సమస్యలపై పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల ముఖ్య సలహాదారులు ఆర్.బలరాం, ఉపాధ్యక్షుడు పిట్టెల నర్సింలు, రవి, మల్లేశం, ఆంజనేయులు, కర్ణాకర్, రాజు, కోశాధికారి కొంపల్లి శ్రీనివాస్, యూత్ ప్రధానకార్యదర్శులు పరమేశ్వర్ ముదిరాజ్, బరిగె చంద్రశేఖర్, కిషన్, సుదర్శన్, అన్నెబోయిన లక్ష్మణ్, ముదిరాజ్‌సంఘం సభ్యులు, మాందాపూర్ సర్పంచ్ లింగాల బిక్షపతి, ముదిరాజ్ నాయకులు శ్రీపతి రవి, ధర్మారం గ్రామ ఉపాధ్యక్షుడు నర్సింలు, అన్నెపు దాసు, కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



చాట్లపల్లి ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గానికి నియామకపత్రం అందజేస్తున్న రాజు



వంటేరు ప్రతాప్‌రెడ్డికి రాకెట్ గురించి వివరిస్తున్న విద్యార్థిని

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**-ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**గజ్వేల్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):** విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. 75వ భారత స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ సెయింట్‌మేరీస్ విద్యానికేతన్‌లో స్వతంత్రం రాకముందు, స్వతంత్రం వచ్చిన తర్వాత మహాత్మగాంధీ లాంటి త్యాగధనుల జీవితచరిత్రతో పాటు ఇప్పటి వరకు దేశానికి సేవలు అందించిన సైంటిస్టులు, గొప్ప మహనీయుల చరిత్రలతో పాటు ఇస్రో లాంటి చరిత్రలను విద్యార్థులు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయగా వంటేరు ప్రతాప్‌రెడ్డి తిలకించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఇన్నారెడ్డిని, ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పరిసర ప్రాంతాల్లో ఇంగ్లీష్ మీడియం స్కూల్ లేని సమయంలో 2001లో సెయింట్‌మేరీస్ పాఠశాలను ప్రారంభించి ఇప్పటి వరకు ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న సెయింట్‌మేరీస్ పాఠశాల యాజమాన్యంను ప్రతాప్‌రెడ్డి అభినందించారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో అవినీతి లేకుండా నేరుగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, టిఆర్ఎస్ నాయకులు గుంటుకు రాజు, అహ్మద్ పాల్గొన్నారు.

## జయహో భారత్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**గజ్వేల్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):** గజ్వేల్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్‌లోని సెయింట్‌మేరీస్ విద్యానికేతన్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన జయహో భారత్ ఎగ్జిబిషన్‌ను మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా జయహో భారత్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. సెయింట్‌మేరీస్ విద్యానికేతన్ పాఠశాల ఏర్పాటుచేసి 21 సంవత్సరాలు పూర్తిచేసుకొని విద్యార్థులకు మంచి విద్యను అందించడమే కాకుండా అన్ని రంగాల్లో ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, కౌన్సిలర్లు పంబాల అర్చనశివకుమార్, మర్కంటి వరలక్ష్మి కనకయ్య, గంగిశెట్టి చందనరవీందర్, బొల్లిపల్లి బాలమణిశ్రీనివాస్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు గంగిశెట్టి రాజు, నాయకులు అహ్మద్, వినయ్‌రెడ్డి పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి స్నేహితుల చేయూత

**వర్గల్, ఆగస్టు 21 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం శాఖారం గ్రామానికి చెందిన చాగంటి భీంరాజ్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.25వేల నగదు ఆర్థిక సహాయాన్ని అందించారు. సహాయం అందించిన వారిలో ఎల్కంటి ముత్యాలు, ఎండి.షాహిద్, ఎస్.యాదగిరి, బుడిగె నర్సింలు, గుడిసె రాములు, గంగసాని మహేందర్‌రెడ్డి, చాగంటి కృష్ణ, మక్తాల వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

## మొక్కలు నాటిన జెడ్‌పిటిసి



మొక్కలు నాటుతున్న జెడ్పీటీసీ రమేష్ గౌడ్

**వెల్దుర్తి, ఆగస్టు21 ప్రభాతవార్త:** వజ్రోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని కుకునూర్ గ్రామంలో ఆదివారం జెడ్పీటీసీ రమేష్‌గౌడ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**వెల్దుర్తి, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉప్పులింగాపూర్ గ్రామానికి చెందిన ముష్టి సత్యనారాయణకు రూ.5 వేలు, మరుసంటి ప్రవీణ్ కుమార్‌కు రూ.24 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదపలో ఉన్న నిరుపేదలను సీఎంఆర్ఎఫ్ ఆదుకుంటుందని,మంజూరైన చెక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బాల్‌రెడ్డి, ఖాజా మొయినోద్దీన్, మైసయ్య, ప్రవీణ్ కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

**గుమ్మడిదల, ఆగష్టు 21, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన అలీ అబ్బాస్ జాతరలో పటాన్‌చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కుల, మతాలకు అతీతంగా ప్రజలు సుఖ సంతోషాలతో గంగా జమున తేహజీబ్ సంస్కృతికి అద్దం జీవనం సాగిస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణవిజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, షేక్ హుస్సేన్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశభక్తిని పెంపొందించుకోవాలి

**కంగ్టి, ఆగష్టు 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో ఆదివారం నాడు వజ్రోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో తడ్కల్ సర్పంచ్ గడ్డం మనోహర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షలు కోట ఆంజనేయులు ఆధ్వర్యంలో మొక్కలను నాటి నీళ్లుపోశారు. రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వజ్రోత్సవాల్లో భాగంగా అనేక కొత్త కొత్త కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని, వజ్రోత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని దేశభక్తిని పెంపొందించుకుంటున్నారు. అదే విధంగా సర్పంచ్ గడ్డం మనోహర్ మాట్లాడుతూ ఈ వజ్రోత్సవాలు ఎక్కువ రోజులుగా నిర్వహించిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రమని, పిల్లల దగ్గర నుండి వృద్ధులవరకు ప్రతి ఒక్కరికి దేశభక్తిపై అవగాహన కల్పించే విధంగా సీఎం కేసీఆర్ ఈ కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో గర్వకారణమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి తులసీరామ్, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ విష్ణుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు సభకు తరలివెళ్లిన బీజేపీ నేతలు

**మేడ్చల్, ఆగస్టు 21. ప్రభాతవార్త :** ముగుగోడు సభకు మేడ్చల్ నుంచి బీజేపీ నాయకులు ఆదివారం ఎత్తున తరలివెళ్లారు. అందులో భాగంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి నుండి మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు నేతలు వాహనాల్లో తరలివెళ్లారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సరస్వతి, నాయకులు మోహన్‌రెడ్డి, శివరాజ్, మధు, శ్రీధర్, విక్రం, కృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, వినోద్, హన్మంత్, రాజు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



తిరంగ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## ఇస్నాపూర్‌లో తిరంగ ర్యాలీ

**పటాన్‌చెరువు, ఆగస్టు 21, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం మండలంలోని ఇస్నాపూర్‌లో నిర్వహించిన తిరంగ ర్యాలీలో పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు తెలంగాణ భవన నిర్మాణ రంగ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఇస్నాపూర్ నుంచి పటాన్‌చెరువు వరకు ర్యాలీని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ర్యాలిలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరువు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తెలంగాణ భవన నిర్మాణ రంగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్నారావు, టిఆర్ఎస్ నాయకులు నగేష్, సునీల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మునుగోడు సభకు తరలిన బిజెపి నాయకులు



మునుగోడు సభకు వెళుతున్న బిజెపి నాయకులు

**జిన్నారం, ఆగస్టు 21, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా మునుగోడులో ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ సభకు మండలంలోని బొల్లారం మున్సిపల్ బిజెపి నాయకులు ఆదివారం తరలివెళ్లారు. మునుగోడు నిర్వహించే సభకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌లు హాజరవుతున్న విషయం విధితమే. బొల్లారం నుంచి జిల్లా నాయకులు టి.రవీందర్‌రెడ్డి, మున్సిపల్ ప్రధానకార్యదర్శి రోహిత్ సింగ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చ కార్యవర్గ సభ్యురాలు టి మేఘనరెడ్డి, నాయకులు కె.లక్ష్మణ్‌స్వామి, బి.రాజు, రోషన్, కె.రమేష్, సూర్యకాంత్‌రెడ్డి, ప్రభు కుమార్, కె.చిరంజీవి తదితరులు నినాదాలు చేస్తూ ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు.

## ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన సర్పంచ్, ఎంపిటిసి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తడ్కల్ సర్పంచ్, ఎంపీటీసీ

**కంగ్టి, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో ఆదివారం ఎస్సీ బాలుర వసతి గృహాన్ని మధ్యాహ్న భోజన సమయంలో స్థానిక సర్పంచ్ గడ్డం మనోహర్‌రావు, ఎంపీటీసీ శ్రీకాంత్ సందర్శించారు. వండిన వంటకాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వసతిగృహాన్ని పరిశ్రుభంగా ఉంచుకోవాలని, విద్యార్థులు మంచిగా చదువులు చదివి, క్రీడాలలో కూడా పాల్గొని ఉన్నతమైన శ్రేణికి ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అదే విధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం వసతిగృహంలో వెనుకబడిన విద్యార్థులకు నాణ్యమైన భోజనాలు అందిస్తుందని వారు తెలిపారు.

## 25న 'ఛలో కమిషనరేట్'



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వర్‌రావు

**పటాన్‌చెరువు, ఆగస్టు 21, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలందిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పెంచిన వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న చలో కమీషనరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వర్‌రావు తెలిపారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు ప్రస్తుతం 7వేల రూపాయలను అందిస్తున్నారని, జిఓ 60 ప్రకారం కార్మికులకు 15వేల 6వందల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. జిఓ 60ని సిఐటియు పోరాటాలు చేసి సాధించుకున్నట్లు గుర్తు చేశారు. పెంచిన వేతనాలను రెండు నెలలు గడుస్తున్నా అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. యాజమాన్యం కింద కట్ చేసిన పిఎఫ్ డబ్బులు కార్మికుల వేతనం నుంచి కట్ చేయడం సమంజసం కాదన్నారు. ఈఎస్ఐ 4పర్సెంట్, పిఎఫ్ 25శాతం మాత్రమే కట్ చేయాలని సూచించారు. ఈ నెల 25న నిర్వహించే చలో కమీషనరేట్‌ను జయప్రదం చేయాలని వినతి చేశారు. కార్యక్రమంలో కార్మికులు స్వామి, రాంబాబు, రేణుక, గోపాల్, వీరేశ్,నాగేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రేవణ సిద్దేశ్వరస్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన

**ఝరాసంగం, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఈదులపల్లి గ్రామంలో శ్రీరేవణ సిద్దేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో గణేష్‌పాటిల్ అనితమ్మ దంపతులు ప్రత్యే పూజలు, స్వామివారికి రుద్రాభిషేకం, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మాతృశ్రీ శివలీలమ్మ, గ్రామ సర్పంచ్ బస్వరాజ్‌పాటిల్, ఎంపిటిసి శంకర్‌పాటిల్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచయ్యస్వామి, గ్రామ పెద్దలు నాగేష్‌పాటిల్, హనుమంత్‌రెడ్డి, సంగమేశ్వర్, పండరి పాల్గొన్నారు.

## స్వామి వారికి భక్తులు అభిషేకాలు

**ఝరాసంగం, ఆగస్టు 21, ప్రభాతవార్త:** దక్షిణా కాశీగా పెరుగాంచిన ఝరాసంగంలోని శ్రీ కేతకీ సంగమేశ్వరాలయంలో శ్రావణ మాసం చివరి ఆదివారం కావడంతో భక్తుల సందడి నెలకొంది. రాష్ట్రంతో పాటు కర్ణాటక, మహారాష్ట్రాల భక్తులతో ఆలయ పరిసర ప్రాంతాలు కిటకిలాడాయి. ఉదయం నుండే భక్తులు దైవ దర్శనం కోసం క్యూ కట్టి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అభిషేక మండపంలో భక్తులు నిండిపోయారు. కల్బుర్గికి చెందిన భక్తులు ఆలయానికి వెండి కనుకలు అందజేశారు. ఆలయ కమిటి సభ్యులు మాట్లాడుతూ శ్రావణ చివరి సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందన్నారు.



అభిషేక మండపంలో భక్తులు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



జహీరాబాద్ మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



మొగుడంపల్లిలో మొక్కలు నాటుతున్న ఎంపిడిఓ, తహసీల్దార్‌ల దృశ్యం



నాగల్‌గిద్ద,మొక్కలునాటుతున్న ఎంపిపి అధ్యక్షురాలు మోతిబాయి తదితరులు



పటాన్‌చెరులో మొక్కలు నాటిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



కంగ్టి పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న పోలీసులు



కందిలో మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

# నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించుకోవాలి

**పటాన్‌చెరువు, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
స్వతంత్ర భారత వజ్రోత్సవాలు, హరిహారం కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మొక్కలు నాటారు. పట్టణ శివారులోని నోవాపాన్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ మెట్టుకుమార్ యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశాల మేరకు ఈనెల 8వ తారీఖు నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా వజ్రోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా జాతీయ రహదారి పక్కన 150 అడుగుల జాతీయ జండాతో పాటు పైలాన్ నిర్మిస్తున్నామన్నారు. హరితహారం కార్యక్రమాన్ని పురస్కరించుకుని నాటిన ప్రతి మొక్క చెట్లుగా పెరిగేలా సంరక్షించుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమీషనర్ బాలయ్య, టిఆర్ఎస్ నాయకులు నగేష్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

**మొగుడంపల్లిలో...**

**జహీరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
స్వతంత్ర భారత వజ్రోత్సవాలు, హరితహారం కార్యక్రమాలను పురస్కరించుకుని జహీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోనూ, నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మొగుడంపల్లిలో ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాల్సిన అవసరం మనఅందరిపై ఉందని గుర్తు చేశారు. నాటిన మొక్కలు చెట్లుగా పెరిగితే కలిగే ప్రయోజనాలపై వివరించారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ పరమేశ్వర్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటి సభ్యులు బంటు రామకృష్ణ, నాయకులు ఇజ్రాయిల్ బాబి, సత్యం ముదిరాజ్, సురేష్, ఉపేందర్, యూనుస్ తదితరులు పాల్గొన్నారు. మొగుడంపల్లిలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పట్లోళ్ల సుగుణమ్మ, తహసీల్దార్ మన్నే ప్రేమ్‌కుమార్, ఎంపిడిఓ మహేష్, పంచాయితీ కార్యదర్శి మల్లేష్ పాల్గొన్నారు.

**నాగల్‌గిద్దలో...**

**నాగల్‌గిద్ద, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో రెవిన్యూ కార్యాలయ ఆవరణలో ఆదివారం ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని ఎంపిపి అధ్యక్షురాలు మోతిబాయి రాథోడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ శివరామ క్రిష్ణ, ఆర్ఐ హన్మంత్‌రెడ్డి, ఏపిఓ మురళిక్రిష్ణ, టిఏ సుధాకర్, మచ్చేందర్,ఆపరేటర్ కృష్ణ పాల్గొన్నారు.

**చౌటకూరులో...**

**చౌటకూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రమైన చౌటకూరులోని రైతు వేదిక వద్ద, గ్రామంలోని ఆయా వీధుల్లో ఆదివారం మొక్కలు నాటారు. నాటిన ప్రతి మొక్క చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించుకోవాల్సిన అవసరం మన అందరిపై ఉందని గ్రామ సర్పంచ్ వీరమణి మొగులయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిష్టయ్య, ఆర్ఐ నాగరాజు, కారోబార్ జాఫర్ తదితరులు ఉన్నారు.

**కద్పల్‌లో...**

**సిర్గాపూర్, ఆగస్టు 21 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కద్పల్ గ్రామంలో హరితవనం కార్య క్రమాన్ని ఆదివారం నిర్వహించారు. హరితవనంలో భాగంగా ఎంగిలిగిద్దకుంట సమీపంలో మొక్కలు నాటే కార్య క్రమాన్ని సర్పంచ్ బి.సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ్, టిఎ కృష్ణ, ఎఫ్ఎ వెంకట్‌రాములు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

**కంగ్టి మండలంలో...**

**కంగ్టి, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం వజ్రోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఆయా గ్రామాలలో సర్పంచ్‌లు, పంచాయతీకార్యదర్శులు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, ఉపాధ్యాయులు పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. కంగ్టి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ఈశ్వర్, వెంకటరెడ్డి అధ్యక్షతన, ఎంపీడీఓ ముజఫరొద్దీన్ ఎంఆర్‌సి ఆవరణలో సిఆర్‌పి లతో కలిసి మొక్కలను నాటి నీళ్ళు పోశారు. లిటిల్‌స్టార్ పాఠశాలలోని విద్యార్థులకు గాంధీ సినిమా చూపించడానికి నారాయణఖేడ్ సువర్ణ థియేటర్‌కు పాఠశాల కారస్పాండెంట్ చంద్రకాంత్, ఉపాధ్యాయులు సుధీర్, నరేష్ తదితరులు తీసుకువెళ్లడం జరిగింది.

**కంది గ్రామంలో...**

**కంది, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆదివారం అధికారులు, ప్రజాప్రతినిధులు స్వతంత్ర భారత్ వజ్రోత్సవాలు, హరితహారం కార్యక్రమాలను పురస్కరించుకుని 100 మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి రాథోడ్, ప్రిన్సిపాల్ సల్మా ఖాతూన్, సర్పంచ్ విమల వీరేశం, ప్రజాప్రతినిధులు, నాయకులు లక్ష్మణ్‌గౌడ్, నందు కిశోర్, జంగయ్య, ఆనంద్‌రావు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



చౌటకూరు రైతువేదికవద్ద మొక్కలు నాటుతున్న దృశ్యం

**మామిడిపల్లిలో...**

మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఆదివారం హరితహారం, స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ పాలిమేర రాములు, ఉప సర్పంచ్ రమేష్‌రెడ్డి, వార్డు సభ్యులు ఈశ్వరయ్య, నరసింహులు, పంచాయితీ కార్యదర్శి శ్రీధర్‌స్వామి, కో-ఆప్షన్ సభ్యులు ఖాజా మోయినుద్దీన్ పాల్గొన్నారు.



భారీ బహిరంగ సభకు బయలుదేరిన బిజెపి నాయకులు

## తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడటం ఖాయం

-జిల్లా ఉపాధ్యక్షుడు ఓదెల మాణిక్‌రావు

**సదాశివపేట. ఆగస్టు 21, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చేపట్టిన మూడవ విడత పాదయాత్రలో భాగంగా మునుగోడులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు బయలుదేరిన బిజెపి సదాశివపేట పట్టణ శాఖ ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఓదెల మాణిక్‌రావు జరిగే ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయ డంకా మోగిస్తుందని టిఆర్ఎస్‌కు డిపాజిట్ దక్కదని బిజెపి ప్రభంజనం సృష్టించబోతుందని తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని అన్నారు. బిజెపి పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు బయలుదేరిన కార్యకర్తలందరికి ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణలో ప్రజలు టిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా బిజెపి వైపు చూస్తున్నారని రాబోయే ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి బిజెపి ప్రభుత్వం ఏర్పడాలని ప్రజలు కోరుకుంటున్నారని కావున కార్యకర్తలు ఇంకా ఉత్సాహంగా పనిచేస్తూ ప్రజలకు చేరువ అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి నాయకులు అంబదాస్, భవానిప్రసాద్‌యాదవ్, శివ, రవి, శివలింగ, శ్రీనివాస్, శ్రీశైలం, ఆంజనేయులు, నాగరాజు, సుధాకర్, రాజు, హరీష్, జగన్నాథ్‌రెడ్డి, అంజియాదవ్, అభిలాష్, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ సినిమా చూసిన విద్యార్థులు

**జిన్నారం, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రతిభ విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థులు ఆదివారం గాంధీ చిత్రాన్ని తిలకించారు. వజ్రోత్సవాలను పురష్కరించుకుని విద్యార్థులను గుమ్మడిదలలోని శ్రీవెంకటేశ్వర థియేటర్‌లో గాంధీ చిత్రాన్ని ప్రదర్శించగా విద్యార్థులు తోటి విద్యార్థులతో కలిసి చిత్రాన్ని చూసి సంబర పడ్డారు. విద్యార్థుల వెంట పాఠశాల ప్రిన్సిపాల్ సారా శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి : ఎంపిపి

**పెద్దశంకరంపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త:** ఆదివారం హరితహారం కార్యక్రమంలో భాగంగా పట్టణ శివారులోని క్రీడా ప్రాంగణం, ఆరెపల్లి గ్రామంలోని బృహత్ పల్లె ప్రకృతి వనంలో అటవీ శాఖ అధికారులతో కలిసి ఎంపీపీ జంగం శ్రీనివాస్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ రేంజ్ అధికారి వికాస్, ఎంపీడీవో రియాజుద్దీన్, రైతుబంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్, ఎంపీటీసీ సభ్యులు వీణ సుభాష్‌గౌడ్, ఏపీవో సుధాకర్, సెక్షన్ ఆఫీసర్ నర్సింలు, బీట్ అధికారులు ప్రవీణ్, రమేష్ కుమార్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**జిన్నారం, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఊట్ల గ్రామంలో అనారోగ్యంతో అవస్థలు పడుతున్న ఇద్దరు వ్యక్తులకు టిఆర్ఎస్ నాయకులు నీలం మధుముదిరాజ్ ఆదివారం ఆర్థిక సహాయం చేశారు. గ్రామంలోని రాంనగర్ కాలనీలో కంటి చూపుతో అవస్థలు పడుతున్న గంగు శ్రీనివాస్‌కు రూ. 5వేలు, ఎస్సీ కాలనీకి చెందిన జంగంపేట బాలమ్మకు 5వేల రూపాయలను అందించారు. కొరివి దేవేందర్, మోత కృష్ణ చేతుల మీదుగా అభాగ్యులకు అందేలా చేశారు. కార్యక్రమంలో నాయకులు బొగురు సత్యనారాయణ, ఎంకరిగిరి రవి, మంగంపేట పంబల గణేష్, పూజారి శ్రీనివాస్, కంచం భిక్షపతి, దాది రమేష్, నాడిమాంటి శ్రీనివాస్, రేవంత్, సుంకరి బోయిన మహేష్ ముదిరాజ్‌లు ఉన్నారు.

## వేగంగా శ్రీ దత్తగిరి రాజగోపురం పనులు

**ఝరాసంగం, ఆగస్టు 21, ప్రభాతవార్త:** జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లుతున్న బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ రాజగోపురం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త హైద్రాబాద్ నిజాంపేటకు చెందిన కొలన్ భద్రారెడ్డి సహకారంతో రాజగోపురం పనులు నెల రోజుల్లోపే 90శాతం నిర్మాణపు పనులు పూర్తికావచ్చిందని దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి 108 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ తెలిపారు. రాజగోపురం పనులు డిసెంబర్‌లో జరిగే దత్త జయంతి ఉత్సవాలనాటికి పనులు పూర్తికావచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలాఉండగా గతంలో దత్తగిరి మహారాజ్ స్వాగత తోరణం మాచ్నూర్ వద్ద కొలన్ భద్రారెడ్డి నిర్మించారు. రాజగోపురం నిర్మించడంతో ఆశ్రమానికి మరింత శోభాయమానంగా అవతరించనుంది శ్రీదత్తగిరి మహారాజ్ ఆశ్రమం.

## బొమ్మారెడ్డిగూడెంలో యువకుల ర్యాలీ

**చౌటకూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురష్కరించుకుని మండలంలోని బొమ్మారెడ్డి గూడెం గ్రామంలో ఆదివారం యువకులు జాతీయ జండాలను చేతపట్టుకుని భారీ ర్యాలీ నిర్వహించారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని దేశానికి అనుకూలంగా నినాదాలు చేస్తూ నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్‌నాయక్, రాకేష్, ఆకేష్, ఆనంద్, సంతోష్, హరి, ఆదిత్య, సజ్జిత, అర్జున్, రవీందర్ నాయక్, ప్రవీణ్, అభిలాష్, భాష్య పాల్గొన్నారు.

# బహుజనవాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బిఎస్‌పి పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ న్యాయవాది సింగారం ఓంప్రకాష్

**గుమ్మడిదల, ఆగస్టు 21, ప్రభాతవార్త:**
మండలంలోని ఎంపిఆర్ఆర్ గార్డెన్‌లో బీఎస్పీ ఇన్‌ఛార్జ్ నీరుడి రమేష్ మండల కన్వీనర్ నీరుడి శివ సభాధ్యక్షతన ఏర్పాటుచేసిన బహుజన్ సమాజ్ పార్టీ విధి విధానాలను పాత కొత్త కార్యకర్తలకు తెలియజేసేందుకు నిర్వహించిన చైతన్య సదస్సుకు ముఖ్య అతిథిగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల సతీష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా హాజరైన బీఎస్పీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి పటాన్‌చెరు నియోజకవర్గ ఇంఛార్జ్ సింగారం ఓంప్రకాష్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ అంటే కొందరు ఒక వర్గానికి లేదంటే ఒక కులానికి మాత్రమే సబంధించిన పార్టీ అని అపార్థంతో ఉన్నారని దానికి కారణం ప్రజలకు పార్టీ విధి విధానాలు సిద్ధాంతాలు తెలియకపోవడం వల్లే అని ప్రజలలో ఉన్న అభిప్రాయలను సమూలంగా తొలగించాలంటే వారికి బహుజన వాదం ఉద్దేశాన్ని అలాగే బహుజన సమాజ్ పార్టీ విధి విధానా లను క్షేత్రస్థాయిలో తెలియజేయవలసిన బాధ్యత ప్రతి బీఎస్పీ నాయకుడు నుండి కార్యకర్తల వరకు ఉందని అభిప్రాయపడ్డారు. ఈ బాధ్యతను సాటి బహుజన్ సమాజ్ పార్టీ నాయకుడిగా నియోజకవర్గ ప్రజల దృష్టికి తీసుకెళ్లి వారికి బహుజన వాదం గురించి అలాగే బహుజన్ సమాజ్ పార్టీ సిద్ధాంతాలను తెలియజేసేందుకు నావంతు కృషి చేస్తానని పార్టీలో ఉన్న కార్యకర్తల నుండి నాయకుల వరకు పార్టీలోకి రాబోయే కార్యకర్తల నుండి నాయకుల వరకు సంపూర్ణ సహకారం అందిస్తానని అన్నారు. రాబోయే రోజుల్లో బహుజన్ సమాజ్ పార్టీ గ్రామ వార్డు స్థాయి నుండి నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానం వరకు అన్ని స్థానాలలో పోటీ చేస్తుందని ప్రతి ఓటరు పవిత్రమైన ఓటును అమ్ముకొని అపవిత్రం చేయొద్దని, ఓటుని అమ్ముకుంటే కన్న కూతురుని అమ్ముకున్నట్టే అని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల సతీష్ మాట్లాడుతూ బీఎస్పీ కొందరి పార్టీ కాదని ఇది అందరి పార్టీ అని పార్టీ బలోపేతానికి అందరం సంయుక్తంగా కలిసి పనిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిఎస్పీ జనరల్ సెక్రటరీ మామిడిపల్లి బాలయ్య, పి కృష్ణ, ఇంఛార్జ్ నీరుడి రమేష్, గుమ్మడిదల మండల కన్వీనర్ నీరుడి శివ, ఇంఛార్జ్ మండ అమీన్‌పూర్, మున్సిపల్ ప్రెసిడెంట్ కైతలపురం రాములు, అమీన్‌పూర్ మండల కన్వీనర్లు చంద్రశేఖర్, చిన్నగళ్ళ గిరిబాబు, బీఎస్పీ నాయకులు అంజయ్, విజయ్ గుమ్మడిదల బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఓంప్రకాష్

## మానవాళికి జీవనాధారం మొక్కలే

**చిన్నశంకరంపేట,ఆగస్టు 21,ప్రభాతవార్త:**
మానవాళికి జీవనాధారం మొక్కలే అని ఎంపీడీవో గణేష్ రెడ్డి అన్నారు. 75స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా ఆదివారం మండల పరిధి కామారం తండాలోని మిని బృహత్ ప్రకృతి వనంలో మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో వజ్రోత్సవాల్లో భాగంగా మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టినట్లు, మొత్తం 3285 మొక్కలను నాటినట్లు ఆయన వివరించారు. రోజు రోజుకీ తరగిపోతున్న వృక్ష సంపద కారణంగానే వాతవరణ సమతుల్యత దెబ్బ తింటుందని, మొక్కలను నాటితే ప్రకృతి వైపరిత్యాలను అరికట్టవచ్చని అన్నారు. మొక్కలను నాటగానే బాధ్యత అయిపోదని, అవి పెద్దగా అయ్యే వరకు సంరక్షణ బాధ్యత కూడ వారిదే అన్నారు. కార్యక్రమంలో ఏపీవో వెంకట సాయి గౌడ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



కామారం తండాలో మొక్కలను నాటుతున్న ఎంపీడీవో గణేష్‌రెడ్డి